## రేవంత్‌రెడ్డి కాదు.. రేటెంతరెడ్డి

- డబ్బులకు ఆశపడి పాలకుర్తిలో అనుభవం లేనివారికి కాంగ్రెస్ టికెట్ ఇచ్చారు
- అభివృద్ధికి మారుపేరు ఎర్రబెల్లి దయాకర్‌రావు
- ఆయన గెలుపు ఖాయమైంది..లక్ష మెజార్టీ కోసమే ప్రయత్నం
- బీఆర్ఎస్ నేత ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి




మాట్లాడుతున్న ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి

దేవరుప్పుల, నవంబర్ 16 : నేను అమెరికాలో టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్‌గా గత ఐదేళ్లుగా పనిచేశానని పాలకుర్తి కాంగ్రెస్ టికెట్ విషయంలో మోసపోయిన ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి తెలిపారు. తనను రేవంత్‌రెడ్డి మోసం చేసిన తీరును ఆయన గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావవేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను అమెరికాలో టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్‌గా ఉన్న సమయంలో రేవంత్‌రెడ్డి అమెరికాకు వచ్చినట్లు తెలిపారు. రేవంత్‌రెడ్డి అక్కడికి వచ్చిన విషయాన్ని తెలుసుకున్న జంగా రాఘవరెడ్డి పాలకుర్తిలో చేతులెత్తేశాడన్నారు. ఈ క్రమంలోనే నన్ను రేవంత్‌రెడ్డి పాలకుర్తి టికెట్ ఇస్తానని ఇక్కడికి తీసుకొచ్చినట్లు వివరించారు. ఆయన మాటతోపాటు కాంగ్రెస్ పార్టీపై ఉన్న నమ్మకంతో పాలకుర్తికి వచ్చి కాంగ్రెస్ తరపున ఆర్గనైజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికలు సమీపించగానే కనీస రాజకీయ అనుభవంలేని, దేశ పౌరసత్వంలేని, విదేశీయురాలు అనుమాండ్ల ఝూన్సీరెడ్డి వద్ద రేవంత్‌రెడ్డి డబ్బులు తీసుకుని ఆమె పేరును తెరపైకి తెచ్చాడని తెలిపారు. సెంట్రల్ ఎలక్షన్ కమిటీ వద్ద తన పేరే ఉందన్నారు. భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తనకు సపోర్ట్ చేశారన్నారు. అవన్నీ కాదని రేటెంతరెడ్డిగా మారిన రేవంత్‌రెడ్డి ఝూన్సీరెడ్డి పేరును ప్రతిపాదించారన్నారు. ఆమెకు దేశ పౌరసత్వాన్ని హోంశాఖ తిరస్కరించడంతో కోడలు పేరును తెరపైకి తెచ్చి యశస్వినీరెడ్డికి పాలకుర్తి టికెట్టు ఇచ్చారని ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి తెలిపారు. దీంతో నిరుత్సాహానికి గురైన తను పార్టీకి, పదవికి రాజీనామా చేసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రంతోపాటు పాలకుర్తిలో జరిగిన అభివృద్ధికి ఆకర్షితుడినై కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరానని తెలిపారు. పాలకుర్తిలో ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపుకోసం కృషి చేస్తున్నట్టు ఆయన చెప్పారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో కోనసీమను తలపిస్తుందన్నారు. దయాకర్‌రావు గెలుపు ఇప్పటికే ఖాయమైందని, మెజార్టీ కోసం ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎర్రబెల్లిని ఓడించే ప్రత్యర్థి లేడని జంగా రాఘవరెడ్డి ప్రెస్‌మీట్‌లోనే తెలిపి బయటపడిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కనీస రాజకీయ అనుభవం లేని యువతికి దయాకర్‌రావుపై గెలుపు సాధ్యం అవుతుందా..? అని ఆయన ప్రశ్నించారు. ఓడితే ఆమెరికాకు ఊడాయించే వారికి ప్రజలు ఎందుకు ఓటేస్తారని తిరుపతిరెడ్డి అన్నారు. అత్త అమెరికా పౌరురాలు, కోడలు ఆమెరికాలో స్థిరనివాసం ఏర్పర్చుకుంది, ఏ ప్రాతిపదిక వారికి టికెట్టు ఇచ్చారని ప్రశ్నించారు. సీఎల్పీ నేత సెల్వ పెరుంతగాయ్ తన ముందే ఝూన్సీరెడ్డిని ఓడిపోతే ఇక్కడే స్థిర నివాసం ఉంటారా...? అని అడిగితే ఉండనని ఖరాకండిగా తెలిపినట్లు తిరుపతిరెడ్డి చెప్పారు. ఝూన్సీరెడ్డి కుటుంబ సభ్యులకు ఇష్టం లేకున్నా మొండిపట్టు పట్టి కోడలుకు టికెట్ ఇప్పించారన్నారు. పాలకుర్తిలో తాము సేవ చేసినట్టు బిల్డప్ ఇస్తున్నారని, దశాబ్దాలుగా ఎర్రబెల్లి పాలకుర్తి ఓటర్ల హృదయాల్లో ఉన్నాడన్నారు. ఇక్కడ ఆయన చేసిన అభివృద్ధి కళ్ల ముందు కనిపిస్తుందన్నారు. 22వేల మంది యువతకు డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించారని తెలిపారు. 3వేల మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించి, మిషన్లు పంపిణీ చేశారని చెప్పారు. నేడోరేపో వారందరు టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగులవుతున్నారని ఆయన తెలిపారు. వేలాది మంది యువతకు ప్రైవేట్, ప్రభుత్వ సెక్టార్లలో ఉద్యోగాలు ఇప్పించిన చరిత్ర దయాకర్‌రావుకు ఉందన్నారు. కొత్తవ్యక్తులను గెలిపించి ఇరుకున పడడానికి పాలకుర్తి ప్రజలు సిద్ధంగా లేరని ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి తెలిపారు. ఝూన్సీరెడ్డి డబ్బులు ఇచ్చి బీఆర్ఎస్ నాయకులను కొనుగోలు చేస్తుందన్నారు. కేసీఆర్ సభకు జనం లక్షదాటారని, అనాడే లక్ష మెజార్టీ ఖాయమైందన్నారు. తాను అమెరికాలోని ప్రముఖ ఫార్మా కంపెనీలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్నానని. ఇక్కడే ఉంటూ అమెరికాకు విజిటర్‌గా ఉంటానన్నారు. దయాకర్‌రావుకు తమ్మునిగా పనిచేస్తానని ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి తెలిపారు.

## మృతుడి కుటుంబానికి మంత్రి పరామర్శ

పాలకుర్తి, నవంబర్ 16 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యకర్త కమ్మగాని శ్రీనివాస్ గురువారం మృతి చెందాడు. మృతదేహాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే నర్సింగాపురం తండాలో అనారోగ్యంతో మృతి చెందిన గుగులోత్ చిన్నా కుటుంబాన్ని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, బీఆర్ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జి అశోక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ కేసీఆర్ సీఎం కావడం ఖాయం

- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి...
- బీఆర్ఎస్ గెలుపు కోసం సమన్వయంతో పని చేయాలి
- 70వేల మెజార్టీతో గెలుస్తా
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- బూత్ కమిటీ కన్వీనర్లతో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి రూరల్, నవంబర్ 16 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే తనను ఎమ్మెల్యేగా, బీఆర్ఎస్‌ను మూడోసారి అధికారంలోకి తీసుకువస్తోందని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో బీఆర్ఎస్ బూత్ కన్వీనర్లు, ముఖ్యకార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వ పథకాలే పార్టీకి శ్రీరామ రక్ష అని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీది జనం మెచ్చిన పాలన అన్నారు. సీఎం కేసీఆర్‌ను మూడోసారి గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం, సీఎం కేసీఆర్ ఆశీస్సులతో పాలకుర్తి ఎమ్మెల్యేగా నాలుగోసారి 70వేల మెజార్టీతో గెలుస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ గెలుపు కోసం బీఆర్ఎస్ శ్రేణులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రూపు విభేదాలు వీడి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కొందరు స్వార్థపరులు డబ్బుల కోసం కన్నతల్లి లాంటి పార్టీకి ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. వారు పార్టీలో నుంచి వెళ్లిపోయినా నష్టం లేదన్నారు. తాను ఎమ్మెల్యేగా పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు.

ఈ సమావేశంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్‌రావు, డాక్టర్ ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి, జీసీసీ మాజీ చైర్మన్ ధరావత్ మోహన్‌గాంధీనాయక్, ఎంపీపీలు నల్లా నాగిరెడ్డి, జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీలు పుస్కూరి శ్రీనివాసరావు, మంగళంపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్ మంగళంపల్లి రాంచంద్రయ్య, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, జైసింగ్ రాథోడ్, పట్టణ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్‌రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రాయపర్తి : మంత్రి ఎర్రబెల్లికి మద్దతు తెలుపుతున్న ముస్లింలు



పార్టీలో చేరుతున్న కాట్రపల్లి సర్పంచ్ ఎల్లయ్య



పెద్దవంగర : పార్టీలో చేరిన టీడీపీ మండలాధ్యక్షుడు భిక్షపతి

# మంత్రి ఎర్రబెల్లికి ముస్లింల మద్దతు

రాయపర్తి, నవంబర్ 16 : మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన ముస్లిం నాయకులు గురువారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి తమ మద్దతు ప్రకటించారు. అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ అందరి కుటుంబాల్లో సభ్యుడిగా వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకున్నానని తెలిపారు. ప్రతి ఒక్కరూ మద్దతు ఇచ్చి భారీ మెజార్టీ అందించాలని కోరారు.



రాయపర్తి : బాలునాయక్ తండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### బీఆర్ఎస్‌లో పలువురి చేరిక..

రాయపర్తి మండలంలోని కాట్రపల్లి గ్రామ సర్పంచ్ భువనగిరి ఎల్లయ్య, తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అన్నెపు వెంకన్న, ప్రభాకర్, నాకబోయిన సుధాకర్, భాషబోయిన అశోక్ గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి ఎర్రబెల్లి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల నాయకుడు గుడిపూడి గోపాల్‌రావు, ఎంపీపీ అనిమిరెడ్డి, పూస మధు, సర్పంచ్ అనంతప్రసాద్, ఉపసర్పంచ్ యుగేందర్‌రెడ్డి, మైబురెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

### బాలునాయక్‌తండాలో ఇంటింటా ప్రచారం

రాయపర్తి మండలంలోని బాలునాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను గడప గడపకూ వివరించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, సర్పంచ్ భూక్యా జగన్‌నాయక్, నాయకులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లోకి టీడీపీ మండలాధ్యక్షుడు భిక్షపతి

పెద్దవంగర, నవంబర్ 16 : పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత, నిరుపేదలకు అండగా నిలిచే రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెంటే ఉంటామని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన టీడీపీ మండల అధ్యక్షుడు బైన భిక్షపతి అన్నారు. గురువారం భిక్షపతి పలువురు టీడీపీ నాయకులతో కలిసి మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి ఎర్రబెల్లికి భారీ మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దుంపల సమ్మయ్య, వేణుసాగర్, రాజుయాదవ్ ఉన్నారు.

## మేము కచ్చితంగా ఓటు వేస్తాము

### ఓటరు అవగాహన పాయింట్ వద్ద అధికారుల సెల్ఫీలు

జనగామ చౌరస్తా, నవంబర్ 16 : 'మేము కచ్చితంగా ఓటు వేస్తాము' అంటూ జనగామ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎన్నికల సంఘం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్‌లో జిల్లా అధికారులు సెల్ఫీ దిగారు. జిల్లా ఎన్నికల అధికారి సీహెచ్ శివలింగయ్యతో పాటు ఎన్నికల వ్యయ, సాధారణ, పోలింగ్ పరిశీలకులు కే రాజమణి, రవిశ్‌గుప్తా, తులేశ్వర్‌ప్రసాద్, గన్నత్ ఝా, సుజిత్‌కుమార్ కలిసి ఫొటోలు దిగారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతిఒక్కరూ తమ విధిగా వినియోగించుకోవాలని సూచించారు.




సెల్ఫీ పాయింట్ వద్ద దిగిన ఫొటోలో అధికారులు



అప్పిరెడ్డిపల్లిలో మంత్రి ఎర్రబెల్లితో నూతన ఓటర్లు

## మా మొదటి ఓటు 'ఎర్రబెల్లి'కే

### మంత్రి దయాకర్‌రావుకు నూతన ఓటర్ల మద్దతు

దేవరుప్పుల, నవంబర్ 16: తమ మొదటి ఓటు దయాకర్‌రావుకే అంటూ అప్పిరెడ్డిపల్లిలో నూతనంగా ఓటుహక్కు వచ్చిన దళిత యువత స్పష్టం చేశారు. గురువారం గ్రామానికి వచ్చిన ఎర్రబెల్లిని కలిసి తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ పథకాలతోపాటు, పాలకుర్తి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి ఆకర్షితులమై తమ మొదటి ఓటును వేయాలని నిర్ణయించామని మంత్రి ఎర్రబెల్లికి తెలిపారు.


**PUBLIC NOTICE**

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Tirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి ధారవత్ అమ్మీ, భర్త: ధారవత్ రాములు గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాద్యులు కారు.

**SCHEDULE OF THE PROPERTY**

ఇ.నెం. 4-22/1 (అసెస్‌మెంట్ నెం. 584) గలది, ఈ దిగువ చూపబడిన హద్దులు మరియు వివరముల ప్రకారముగా దేవునిగుట్ట తండా గ్రామము, దేవునిగుట్ట తండా గ్రామ పంచాయతి, మాధాపురం రెవెన్యూ గ్రామము, దేవరుప్పుల మండలము, జనగామ జిల్లా, సబ్-రిజిస్ట్రార్ వారి కార్యాలయము జనగామ, జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయము వరంగల్ పరిధిలో గల దాని మొత్తం విస్తీర్ణం : 170 చ.గ.లు సమము 142.12 చ.మీ.లు గల దానికి హద్దులు తూర్పు: ధారవత్ రాములు గారి వ్యవసాయ భూమి, పడమర: జి.పి. రోడ్డు, ఉత్తరం: ధారవత్ రాములు గారి ఖాళీస్థలము, దక్షిణం: ధారవత్ కిషన్ గారి గృహము.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117